బీఆర్‌ఎస్, బీజేపీని చిత్తుగా ఓడిస్తాం


మహేశ్వరం: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం: మహేశ్వరంలో బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్లార్) అన్నారు. సోమవారం మండలంలోని పెండ్యాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ హన్మంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఎండీ గౌస్‌తో పాటు పలువురు నాయకులు కేఎల్లార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్శితులై బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. మంత్రి సబితారెడ్డి అనుచరులు మహేశ్వరంలో భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు దందాలు చేసి పేదల కడుపుకొట్టారని ఆరోపించారు. మహేశ్వరంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు గెలుపొంది అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాతరెడ్డి, మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ నాయకులు బాల్‌రాజ్, అంజయ్య, మహేందర్‌రెడ్డి, శివ, బాలకృష్ణ, కృష్ణ నాయక్, పాండునాయక్, రాజునాయక్, రాజు, ప్రవీణ్, కుమార్, లాజర్ పాల్గొన్నారు.

మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

మహేశ్వరం: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని మహేశ్వరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆకన్‌పల్లి, ఘట్టుపల్లి, ఘట్టుపల్లి తండా, కల్వకోల్, పెండ్యాల, డబిల్‌గూడ, మన్సాన్‌పల్లి, కొత్త తండా, ఉప్పుగడ్డ తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్‌ఎస్ నేత భూపాల్‌రెడ్డి


రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న భూపాల్‌రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం అభ్యర్థి కేఎల్లార్

దిల్‌సుఖ్‌నగర్: మహేశ్వరం నియోజకవర్గం ఆర్‌కేపురం డివిజన్ కు చెందిన కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఖిల్లా మైసమ్మ ఆలయ మాజీ చైర్మన్, మాజీ గ్రీన్ హిల్స్ కాలనీ అధ్యక్షుడు పగిళ్ల భూపాల్ రెడ్డి సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్లార్ గెలుపునకు తన వంతు సహకారం అందిస్తానని భూపాల్ రెడ్డి అన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట..

దిల్‌సుఖ్‌నగర్: కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని, తమ పార్టీ అధికారంలోకి రాగానే వాగ్దానం చేసిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఆర్‌కేపురం డివిజన్ మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు తమలపాకుల హర్షలత అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేఅవుట్ కాలనీలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు శకుంతల, శిరీష చౌదరి, నిర్మల రెడ్డి, సీలిమ, ఉషారాణి, బాలమణి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న తమలపాకుల హర్షలత

పోలింగ్‌కు పటిష్ట చర్యలు తీసుకోవాలి

ఎన్నికల పరిశీలకుడు శ్రీరాం కుమార్ సథురప్పన్

లింగోజీగూడ: రాష్ట్ర సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో పలు పోలింగ్ స్టేషన్లను ఎన్నికల అబ్జర్వర్ ఐఏఎస్ అధికారి శ్రీ రాం కుమార్ సథురప్పన్ నియోజకవర్గం ఆర్‌ఓ పంకజతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల వివరాలను, సిబ్బంది పని తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నాడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బంది, అధికారులకు ఆయన సూచించారు.


పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు

హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి: ఆర్‌ఓ పంకజ

ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేయలేని 80 సంవత్సరాలు వయోవృద్ధులు, వికలాంగులు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం కలిపిస్తున్నామని ఎల్‌బీనగర్ ఎన్నికల అధికారి పంకజ తెలిపారు.ఇప్పటికే 12డీ ఫారం సమర్పించిన వారి ఇంటికి వెళ్లి సిబ్బంది ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించారని తెలిపారు. హోం ఓటింగ్‌లో పాల్గొంటున్న 21 టీమ్స్‌తో సోమవారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో సమావేశమై తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. కార్యక్రమంలో ఈఆర్‌ఓ రవీందర్‌కుమార్, ఏఆర్‌ఓ సునీత, నోడల్ అధికారి నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి


పార్టీలో చేరిన వారితో మధుయాష్కీ గౌడ్

పార్టీ ఎల్బీనగర్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్

లింగోజీగూడ: రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, అధిష్టానం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని ఎల్‌బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. సోమవారం జీహెచ్‌ఎంసీ మాజీ కోఆప్షన్ సభ్యుడు మల్లారపు షాలిని, టీఆర్‌ఎస్‌కేవీ నాయకులు శ్రావణ్‌గుప్తాలు బీఆర్‌ఎస్ నుంచి మధు యాష్కీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ, కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి తన స్వార్థ ప్రయోజనాల కోసం బీఆర్‌ఎస్‌లో చేరిన సుధీర్‌రెడ్డికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. కింది స్థాయి కార్యకర్తలను ఎదగానీయకండా చూసే మనస్తత్వం సుధీర్‌రెడ్డిది అని అన్నారు. తనకు ఎదురు చెప్పిన నాయకులపై దాడులు చేసి అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తాడని ఆరోపించారు. స్థానికంగా పెరిగిన తనకు నియోజకవర్గం రుణం తీర్చుకునే అవకాశం కలిపించాలని కోరారు. ఎల్బీనగర్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మధుయాష్కీ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మల్లారపు శ్రీనివాస్, యోగేశ్వర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సుజాత, షఫీ తదితరులు పాల్గొన్నారు.

చంపాపేటలో...

చంపాపేట డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ పాల్గొని పార్టీ 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఈ హామీలను అమలు చేస్తామని, ఎల్బీనగర్ ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యే ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మిద్దెల జితేందర్ రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటేసి ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా..

బీజేపీ మలక్‌పేట అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డి


ఎన్నికల ప్రచారంలో సురేందర్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న మహిళ

మలక్‌పేట: బీజేపీకి ఓటేసి ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తానని ఆ పార్టీ మలక్‌పేట అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. అక్బర్‌బాగ్ డివిజన్‌లో సోమవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మలక్‌పేట పల్టాన్, జడ్జెస్ కాలనీలలో పాదయాత్ర చేస్తూ ఓటర్లను కలిశారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో మలక్‌పేట కన్వీనర్ నవీన్‌రెడ్డి, నర్సింహ, ఎల్‌బీ శాస్త్రి, రమేష్,కిరణ్, భార్గవ చారి, యోగేశ్వర్‌రెడ్డి, చంద్రకాంత్, నవీన్ పటేల్ పాల్గొన్నారు.

సుస్థిర పాలనకు బీఆర్‌ఎస్‌ను దీవించండి

పార్టీ యాకుత్‌పురా అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి


సింగరేణి కాలనీలో చపాతీలు కాలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న సామ సుందర్‌రెడ్డి

సైదాబాద్: రాష్ట్రంలో సుస్థిర పాలన కోసం ప్రజలు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని పార్టీ యాకుత్‌పురా నియోజకవర్గ అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీ గుడిసెలు, వ్యాంబే గృహ సముదాయాల్లో పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎదురైన చిరు వ్యాపారులను పలకరిస్తూ తనకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్‌ఎస్‌ను ఆదరిస్తున్న యాకుత్‌పురా వాసులు ఈ ఎన్నికల్లో తనను మంచి మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాకుత్‌పురా సమగ్రాభివృద్ధికి బీజేపీని గెలిపించండి

పార్టీ అభ్యర్థి వీరేంద్రబాబు యాదవ్


వృద్ధురాలని ఓటు అభ్యర్థిస్తున్న వీరేంద్రబాబు యాదవ్

సైదాబాద్: దశాబ్దాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని యాకుత్‌పురా ప్రజలు ఇక్కడ సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ ఈసారి బీజేపీని గెలిపించాలని పార్టీ నియోజకవర్గ అభ్యర్థి వీరేంద్రబాబు యాదవ్ కోరారు. సోమవారం ఆయన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్, వినయ్ నగర్ కాలనీల్లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికీ వెళ్లి పార్టీ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాతబస్తీలో శాంతి సామరస్యాలు పెంపొందించడానికి బీజేపీని ఆదరించాలని కోరారు. తన ప్రచారానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే ఈసారి ఎన్నికల్లో తన గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

బీజేపీతోనే సుపరిపాలన సాధ్యం


వనస్థలిపురంలో కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి పాదయాత్ర చేస్తున్న సామ రంగారెడ్డి

- పార్టీ ఎల్‌బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి

మన్సూరాబాద్: నీతిమాలిన రాజకీయాలు కాదు... నిబద్ధతతో కల్గిన రాజకీయాలే చేయాలని బీజేపీ ఎల్‌బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. మన్సూరాబాద్, చైతన్యపురి, వనస్థలిపురం కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, రంగ నర్సింహగుప్తా, రాగుల వెంకటేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పాదయాత్రకు సామ రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సేవ చేయాలనే ధృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చి నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నానని తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని చూసి ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందని మండిపడ్డారు. ఎల్‌బీనగర్‌లో సుపరిపాలన కోసం బీజేపీకి ఓటెయ్యాలని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు.

- మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సహారా స్టేట్స్‌కాలనీ, కాస్మోపాలిటన్ కాలనీలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో సామ రంగారెడ్డి పాల్గొని ఓట్లు అభ్యర్థించారు. పలువురు మహిళలకు ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.


బీజేపీలో చేరుతున్న మహిళలకు పార్టీ కండువాలు కప్పుతున్న సామ రంగారెడ్డి

- చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నర్సింహగుప్తా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి పాల్గొన్నారు.
- బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీపురంకాలనీ, సాగర్‌కాంప్లెక్స్ ఫేజ్–1, ఫేజ్–2 కాలనీలలో బీజేపీ ఓటెయ్యాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
- గడ్డిఅన్నారం కొర్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సాయిబాబా కాలనీ, శారదానగర్, తిరుమలనగర్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు.

పోలీసులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

చైతన్యపురి: పోలీస్ సిబ్బంది విధి నిర్వహణతో పాటు తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ నాగార్జున అన్నారు. రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఆదేశాల మేరకు సోమవారం చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఓజోన్ ఆసుపత్రి వైద్య బృందం స్టేషన్‌లోని అధికారులు, సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఆహారం, ఆరోగ్యంపై శద్ధ తీసుకోవాలని, ఏవైనా అనారోగ్య సమస్యలుంటే తరచు పరీక్షలు చేయించుకుని మందులు వాడాలన్నారు. ఆరోగ్యం ఫిట్‌గా ఉంటేనే విధులు సమర్థవంతంగా నిర్వహించగల్గుతామన్నారు.

'బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించండి'

మలక్‌పేట: క్రైస్తవుల సంక్షేమానికి పెద్దపీట వేసి అండగా నిలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కే తమ సంపూర్ణ మద్దతు అని తెలంగాణ ఇండిపెండెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ పాస్టర్ రెవరండ్ డాక్టర్ ఎంఎస్ ప్రభుచరణ్ తెలిపారు. మూసారంబాగ్ క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణాలోని అన్ని జిల్లాలలోని క్రైస్తవులు, పాస్టర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు బీఆర్‌ఎస్‌కు మద్దతుగా నిలవాలన్నారు. మలక్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి గెలిపించాలని కోరారు. పాస్టర్లు ఆర్చ్ బిషప్ దయానంద్, బిషప్ యేసురత్నం, రెవరండ్ ముక్కల భాస్కర్, రెవరెండ్ ఆనంద్, యువరాజ్, శ్రీధర్‌రాజు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం

- పార్టీ ఎల్బీనగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


సాయినగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ప్రజలు బీఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని, ఎల్‌బీనగర్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాగోలు డివిజన్ పరిధిలోని సాయినగర్ గుడిసెల్లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరోసారి ఓటువేసి తనను శాసనసభకు పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశానని, ఇతర పార్టీ అసత్య ప్రచారాన్ని నమ్మకుండా మరింత అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు.

గడ్డిఅన్నరంలో....

బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని శారదనగర్‌లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.అత్యధిక మెజార్టీతో సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌గౌడ్, కృష్ణారెడ్డి, అశోక్‌గౌడ్, సన్నియాదవ్, బాలసుందరం తదితరులు పాల్గొన్నారు.

లింగోజీగూడలో...

లింగోజిగూడ డివిజన్ పరిధిలోని ఎల్‌బీనగర్ ఓల్డ్ విలేజ్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశ్ ఆధ్వర్యంలో సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల కష్టాలు తెలిసిన, నియోజకవర్గంపై పూర్తి పట్టు ఉన్న సుధీర్‌రెడ్డినే మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛట్‌పూజలు


ఛట్ పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ అరుణ తదితరులు

మన్సూరాబాద్: మానవ్ కల్యాణ్ సేవా సంఘం, నార్త్ ఇండియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలోని నిమజ్జన కొలను వద్ద ఛట్‌పూజ ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ప్రాంతంలో ఉంటున్న ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఛట్ పూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

నాగోలులో...

నాగోలు: డివిజన్‌లో స్థిరపడిన ఉత్తర భారతీయులు సోమవారం నాగోలు చెరువులో ఛట్ పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ పాల్గొని పూజలను ప్రారంభించారు.

కాంగ్రెస్ హామీలను నమ్మితే మోసపోతారు


తిమ్మాపూర్‌లో ప్రచారం చేస్తున్న సబితారెడ్డి

- బీఆర్‌ఎస్ మహేశ్వరం అభ్యర్థి, మంత్రి సబితారెడ్డి

కందుకూరు: కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలను నమ్మితే మోసపోతామని, ఆ పార్టీ మేనిఫెస్టోను నమ్మవద్దని ప్రజలకు విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి హితవు పలికారు. పార్టీ టికెట్లు అమ్ముకున్న కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నే తాకట్టు పెడతారని ఎద్దేవా చేశారు. సోమవారం మండల పరిధిలోని సరస్వతిగూడ, లేమూరు, తిమ్మాపూర్, జబ్బార్‌గూడ, బేగంపేట, అగర్‌మియాగూడ, రాచులూరు, బైరాగిగూడ, కొత్తూర్ గ్రామాల్లో మంత్రి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని దుయ్యబట్టారు. నిత్యావసర సరుకులు విపరీతంగా పెంచిన బీజేపీ పార్టీ ఏ మొహం పెట్టుకుని ప్రజల ముందుకు వస్తుందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వారు ఇస్తున్న హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలను అన్ని విధాలా అండగా ఉంటామని, కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మడవెల్లితో పాటు పలు గ్రామాల వారు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.


ఎన్టీఆర్ నగర్‌లో.. అరవింద్ శర్మ తదితరులు

సంక్షేమ పథకాల ఘనత బీఆర్‌ఎస్‌దే..

దిల్‌సుఖ్‌నగర్: పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీదే అని ఆ పార్టీ మహేశ్వరం నియోజవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో మంత్రి సబితారెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు.

సబితమ్మ చేసిన అభివృద్దే గెలిపిస్తుంది...

మహేశ్వరం: మహేశ్వరంలో సబితమ్మ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే భారీ మెజార్టీతో గెలిపిస్తాయని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, కల్వకోల్ గ్రామ సర్పంచ్ గాదె థామస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సబితారెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని కల్వకోల్, కేకే బస్తీ,అమీర్‌పేట్,నాగారం, ఘట్టుపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు.

పాలనలో బీఆర్‌ఎస్ విఫలం


మీర్‌పేట: కూరగాయలు విక్రయించే మహిళను ఓటు అభ్యర్థిస్తున్న శ్రీరాములు యాదవ్

- బీజేపీ మహేశ్వరం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్

మీర్‌పేట: మంత్రికి శిలాఫలకాలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని బీజేపీ మహేశ్వరం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. సోమవారం మీర్‌పేట కార్పొరేషన్ పరిధి గాయత్రినగర్‌లోని శ్రీరామ ఆలయం నుంచి జిల్లెలగూడ వరకు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గల్లీకో బెల్టుషాపు, విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నా కట్టడి చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది బీజేపీ అని గుర్తుచేశారు. ప్రచారంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, మీర్‌పేట అధ్యక్షుడు నర్సింహ, ప్రధాన కార్యదర్శులు మధు, సోమేశ్వర్, నాయకులు దశరథ, సవిత తదితరులు పాల్గొన్నారు.

స్థానికుడికే పట్టం కట్టాలి...

తుక్కుగూడ: ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులలో స్థానికుడికే మహేశ్వరం ప్రజలు పట్టం కట్టాలని బీజేపీ తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ కోరారు. సోమవారం రావిర్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్లార్ ఇద్దరూ చేవెళ్ల వాసులున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ను గెలిపించాలన్నారు. కౌన్సిలర్లు శివకుమార్, యాదగిరిరెడ్డి నాయకులు భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములును గెలిపించండి

హుడాకాంప్లెక్స్: మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌కు మద్దతుగా సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో గోవా ఎమ్మెల్యే కేదార్ జయప్రకాశ్ నాయక్‌తో కలిసి స్థానిక కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు.

PUBLICATION

IN THE COURT OF HON'BLE PRL., DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR

O.S.No.617 of 2023

Between:

1. Smt Kunchakurthi Prameela W/o late Laxmi Narayana, Aged 78 years, Occ: Nil, R/o H.No. 6-152/1, Ibrahimpatnam Vg., & Mandal, R.R.District.
2. Kunchakurthi Shekhar S/o late Laxmi Narayana, Aged 54 years, Occ: Business, R/o., H.No. 6-152/1, Ibrahimpatnam Vg., & Mandal, R.R.District.
3. Soma Varalaxmi W/o. Venkateshawarlu D/o Late Kunchakurthi Laxmmi Narayana, Aged 58years, Occ: Agril., R/o. Koheda Vg., Abdullapurmet Mandal, R.R.District.
4. C.Geethanjali W/o. Ashok Kumar D/o. Late Kunchakurthi Laxmi Narayana, Aged 47 years, Occ: House wife R/o., H.No. 11-11-142, Telephone Colony, Saroornagar, R.R.District.
5. Kunchakurthi Venkatesh S/o late Laxmi Narayana, Aged 45 years, Occ: Business, R/o H.No. 6-152/1, Ibrahimpatnam Vg., & Mandal, R.R.District.
6. Kunchakurthi Thirumalesh S/o late Laxmi Narayana, Aged 44 years, Occ: Business, R/o H.No. 7-275/2, S.V.B., Colony, Ibrahimpatnam Vg., & Mandal, R.R.District.

...Plaintiffs

AND

1. Gundla Senappa S/o Mallappa, Aged about 69 years, Occ: R/o H.No. 17-1-383/50/B, Vinayanagar Colony, Saidabad, Hyderabad.
2. Koyyada Rajeshwar S/o Late Gourappa, Aged 49 years, Occ: Business, R/o. H.No. 6-69, Ibrahimpatnam Municipality, R.R. Dist.
3. Koyyada Srinivas S/o. Late Gourappa, Aged 45 years, Occ: Business R/o. H.No. 6-69, Ibrahimpatnam Municipality, R.R. Dist.
4. All concerned whom-so ever it may concern

...Defendants

TO:
ALL CONCERNED, Whom-so-ever it may concerned.

Take notice that the above named Plaintiffs filed the above suit for declaration, for declaring them as the owners and possessors of 1/5th (20%) share in the suit schedule property annexed hereunder, being the legal heirs and successors of its original share holder namely late Kunchakurthi Laxmi Narayana (Aadhaar No. 908298777528) who died on 26-10-2022. The above suit is stands posted to 29-11-2023. If any person or persons having any objections or claims in this regard, they may appear before the above Court on the said date 29-11-2023 at 10-30 am., either in person or through an Advocate. Failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY (OPEN PLOT): Open land admeasuring 3481 Sq., yards in Sy.No. 39 situated at Sulthanvalva, H/o. Champapet, Saroornagar Mandal, R.R.District. bounded by North: Amber Biscuit Factory, South: Road, East: Houses, West: Maheshwari Rice Mill.

// BY ORDER OF THE COURT //

Sd/- M/s. N.ANJAN REDDY (E.No.2406/2003) Advocates
Ibrahimpatnam,R.R.District Mob.: No.8328193330